Andhra Bhoomi 01 23/02/17

# కార్పొరేట్ ఆఫీసులోకి 'మెట్రోరైలు'

ఆంధ్రభూమి బ్యూరో

హైదరాబాద్, ఫిబ్రవరి 22: మహానగర వాసుల చిరకాల స్వప్నమైన హైదరాబాద్ మెట్రోరైలు రాకపోకలు, ఇతర పరిపాలన వ్యవహారాలను చూసుకునే పరిపాలన విభాగం కార్యాలయం బేగంపేటలోని కార్పొరేట్ ఆఫీసులోకి మారింది. గత కొద్ది నెలలుగా దశల వారీగా మారుతున్న ఈ కార్యాలయం బుధవారం పూర్తి స్థాయిలో కార్పొరేట్ కార్యాలయంలోకి మారింది. ఈ సందర్భంగా మెట్రో మేనేజింగ్ డైరెక్టర్ డా.ఎన్వీఎస్ రెడ్డి సాంప్రదాయంగా పూజలు నిర్వహించి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రోరైలు పేరుకు తగిన విధంగా కార్పొరేట్ ఆఫీసును రూ. పది కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలు, ఆధునిక హంగులతో ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. మెట్రోరైలు ఆపరేట్ కోసం బేగంపేట ఎంతో అనువైన ప్రాంతంగా భావించి ఇక్కడ నిర్మించినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా ఎంతో ముందుచూపుతో గ్రీనరీని దృష్టిలో పెట్టుకుని ఈ భవన నిర్మాణాన్ని ఎన్విరాన్‌మెంటల్ ఫ్రెండ్లీగా చేపట్టినట్లు ఆయన తెలిపారు. మొత్తం 2వేల చదరపు గజాల స్థలంలో ఈ భవనాన్ని 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో నిర్మించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు సైఫాబాద్‌లో ఉన్న భవనం జీహెచ్ఎంసికి చెందిందని ఎండి తెలిపారు.



పూజలు నిర్వహిస్తున్న ఎండి డా.ఎన్వీఎస్ రెడ్డి